# ఎమ్మెల్యే వనమాను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- మాయ మాటలు నమ్మితే మళ్ళీ 10 ఏళ్ళు వెనక్కి
- బిఆర్ఎస్ యూత్ నాయకులు మిట్టపల్లి కిరణ్



**కొత్తగూడెం, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

ఎలక్షన్ వచ్చిందంటే ఎక్కడెక్కడి నుండో వచ్చి పోటీ చేసే వాళ్ళ మాయ మాటలు నమ్మితే ఆగమైపోతామని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి అనుక్షణం ప్రజల బాగోగుల గురించి ఆలోచించే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వర రావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఆయన్ని అసెంబ్లీకి పంపించాలని, ప్రజలందరు ఆలోచించి పేదల పక్షంపాతి అయిన ఎమ్మెల్యే వనమాకు ఓటు వేస్తేనే కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ యూత్ నాయకులు మిట్టపల్లి కిరణ్ పిలుపునిచ్చారు. 24 వార్డ్ గాజులరాజం బస్తిలో స్థానిక బిఆర్ఎస్ యూత్ సభ్యులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నిలబడ్డ అభ్యర్థి ఎటువంటి వారు, అవకాశం ఇస్తే ఏ విధంగా పని చేస్తాడు? ప్రజలకు ఎలా అందుబాటులో ఉంటారు, అభివృద్ధి కోసం ఏ విధంగా కష్టపడుతాడో అన్న ఆలోచనతో ఓటు వేయాలన్నారు. ప్రతి అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ నడవడిక, దృక్పథం ఏంటో కూడ చూడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ 15 సంవత్సరాలు హెూరాహెూరీగా కష్టపడి తెలంగాణ సాధించిందని కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు పాలించిందని, అప్పటి ప్రజలకు కనీస విలువ కూడ ఇవ్వకుండా దుర్మార్గంగా తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎవరెన్ని కష్టాలు పడ్డారో అందరికి తెలుసని, ఈ పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఏం చేసిందో ప్రజలకు తెలుసన్నారు. గత 5 ఏళ్లలో నియోజకవర్గం కనీవిని రీతిలో అభివృద్ధి చెందిందని మన ఎమ్మెల్యే వనమా దాదాపు 3 వేల కోట్లతో నియోజకవర్గ రూపు రేఖలు మార్చారన్నారు. పేదలకు 75 గజాల ఇంటి స్థలం, సింగరేణి రైల్వే నిర్వాసితులకు 100 గజాల ఇంటి స్థలంతో పాటు గ్రూహలక్ష్మి పథకాన్ని అందించారన్నారు. అటు పాల్వంచ నుండి, ఇటు సుజాతనగర్, రామవరం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారిలో కాంతులు విరజిమ్మారని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహా నిర్మాణాన్ని గతంలో ఓ అగ్రవర్ణ నేత అడ్డుకుంటే పట్టుబట్టి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టాపించిన ఘనత కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాకే దక్కుతుందని అందుకే మళ్ళీ ఆయన్నే ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సనప పవన్, హరీష్, ప్రమోద్, నర్సింహా, భీమ్ శంకర్, ప్రసాద్, సతీష్, నరేష్, నాగారాజు, పండు, దినేష్, బన్నీ, ప్రశాంత్, యశ్వంత్, సాగర్, కరుణాకర్, బబ్లు, కన్నప్ప తదితరులు పాల్గొన్నారు.











## పలువురు ప్రముఖులు బీఆర్ఎస్‌లో చేరిక

### ఆహ్వానించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో కాంగ్రెస్, జలగం మద్దతుదారులు గుడ్ బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ కొత్తగూడెం ఏ-బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య, జలగం మద్దతుదారు కోళ్ల మోహన్‌లు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రముఖులు ఎడవల్లి కృష్ణ, కోళ్ల రాంబాబుల నాయకత్వంలో మోహన్, ఆయన అనుచరులకు ఎంపీ రవిచంద్ర గులాబీ కండువాలు కప్పారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మల్లికార్జున్, రాజేష్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,రాజు, రమేష్, లక్ష్మణ్, ఫక్రుద్దీన్, నరేష్, రమేష్, గణేష్, జక్కుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. రేగళ్లలో జరిగిన కార్యక్రమంలో కోళ్ల మోహన్‌తో పాటు ఆయన అనుచరులు నరేష్, సందీప్, మల్లేష్, పర్సయ్య, పూర్ణ, సుధీర్ కుమార్, బైర శ్రీను తదితరులకు ఎంపీ రవిచంద్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.





## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు

**బూర్గంపాడు, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బూర్గంపాడు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బత్తుల రాజేష్, టి.మోహన్ రావు, సిరికొండ నరేష్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు సామ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాసిరెడ్డి హరీష్ రెడ్డి, కొండ ప్రేమ్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

